ఘనంగా జాలంసింగ్ జయంతి

నార్నూర్, అక్టోబర్ 2 : నార్నూర్‌లో బానోత్ జాలంసింగ్ 83వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. జాలంసింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డినాయక్, మాజీ జడ్పీటీసీలు రూపావంతి జ్ఞానోబాపుష్కర్, హేమలత బ్రిజ్జిలాల్, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, యశ్వంత్‌రావ్, శివాజీపటేల్, మహేందర్, బిక్కు, ప్రేమ్‌సింగ్, నూర్‌సింగ్, సంజయ్ పాల్గొన్నారు.

ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2: డీఎస్సీ-2024 ఎస్జీటీ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనను బుధవారం విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. నిర్మల్‌లోని సెయింట్ పాతశాలలో ఏర్పాటు చేసిన ధృవపత్రాల పరిశీలన కేంద్రాన్ని డీఈవో రవీందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల ఒరిజినల్ పత్రాలను నిశితంగా పరిశీలించాలని ఏమైన సందేహాలు ఉంటే టెక్నికల్ టీం ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ పరిశీలన ప్రక్రియను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు.

మున్సిపల్ కమిషనర్, ఏఎస్పీకి వినతి

బైంసా, అక్టోబర్ 2: బతుకమ్మ పండుగకు గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద సౌకర్యాలు కల్పించాలని, బందోబస్తు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్ కుమార్, ఏఎస్పీ అవినాశ్ కుమార్‌కు మున్నూరుకాపు మిత్రమండలి తరపున బుధవారం వినతి పత్రం అందించారు. ఇక్కడ మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షుడు గాలి రవి, ప్రధాన కార్యదర్శి గజ్జారాం, కోశాధికారి వినోద్, పోశెట్టి, మహేశ్, అల్లెం పోశెట్టి, సాయినాథ్, గజ్జారాం, ఆకుల గోపాల్‌దాస్, సాయినాథ్, అశోక్, నారాయణ, ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్ 2: జైనూర్ సంఘటనకు నిరసనగా ఈ నెల 7వ తేదీన ఐటీడీఏ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసీ ఐక్య వేదిక సమన్వయ కర్త సిడాం భీంరావ్ పిలునిచ్చారు. బుధవారం కేస్లాపూర్ నాగోబా దర్బార్‌హల్‌లో ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైనూర్ సంఘటనపై చర్చించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన పెద్దలు మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, మెస్రం దుర్గు, కోట్నాక్ దేవ్‌షావ్, జుగాదిరావ్, ఆర్కా ఖమ్ము, నగేశ్, సుంకట్‌రావ్, కినక జుగాదిరావ్, మెస్రం నాగ్‌నాథ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం: గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే



ఉట్నూర్: నివాళులర్పిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్

ఉట్నూర్: పూలమాల వేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

తాంసి: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్: పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న గ్రామస్తులు

మహాత్ముడి సేవలు చిరస్మరణీయం

ఎదులాపురం/బోథ్/ఇచ్చోడ/గుడిహత్నూర్/నేరడిగొండ/తాంసి/తలమడుగు/భీంపూర్/ఉట్నూర్/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/నార్నూర్, అక్టోబర్ 2 : ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిలాబాద్‌లోని గాంధీ చౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశ మాజీ ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నార్నూర్‌లోని గాంధీ చౌరస్తా వద్ద ఎంపీడీవో జవహర్‌లాల్, పంచాయతీ కార్యదర్శి మోతీరాం, నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడిహత్నూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తాంసిలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, నాయకుడు రామన్న యాదవ్ పాల్గొన్నారు. బోథ్ మండలం మర్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసులు పంచాయతీ కార్యదర్శి కాశీరాం, పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. తలమడుగు మండంలం భరంపూర్ గ్రామంలోని రైతు వేదికలో గాంధీ చిత్రపటానికి తహసీల్దార్ రాజమోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉట్నూర్ మండలం ఘన్‌పూర్ గ్రామ పంచాయతీలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, గ్రామస్తులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంద్రవెల్లి మండలంలో నిర్వహించిన వేడుకల్లో మర్కాగూడ మాజీ సర్పంచ్ ఆర్కా పూలబాయి, మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, ఆదివాసీ గిరిజన నాయకులు పాల్గొన్నారు. నేరడిగొండలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రాజ్‌వీర్ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిర్మల్ జిల్లాలో..

సారంగాపూర్/దిలావర్‌పూర్/సోన్/దస్తురాబాద్/పెంబి/భైంసా/భైంసాటౌన్/ముథోల్/బాసర/తానూర్/ఖానాపూర్, అక్టోబర్ 2: బాపూజీ జీవితమే జాతికి సందేమని ఆయన మార్గం అనురణీయమంటూ బుధవారం మహాత్మా గాంధీ జయంతిని నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ఆయా కాలనీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి, విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైంసా మండలం ఇలేగాం గ్రామంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో పాల్గొని చీపురుతో విధులను శుభ్రం చేసి, పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఖానాపూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ముథోల్‌లోని గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ముథోల్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి అధికారులకు పంపారు. భైంసాలోని గాంధీ గంజ్ సమీపంలో గల గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, తపస్, బీజేపీ నాయకుడు పూలమాల వేసి నివాళులర్పించారు. అంతేగాకుండా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో మనమంతా నడవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ, జిల్లా సబ్ జైలులో జడ్జి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్‌జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, డీఆర్వో భుజంగ్‌రావ్, ఏవో సూర్యరావు, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ బ్రాంచి పోలీసులు, ఎస్ఐలు పాల్గొన్నారు. సబ్‌జైలులో అసిస్టెంట్ సెషన్ జడ్జి రాధిక, జైలు పర్యవేక్షకులు చిరంజీవి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్‌అర్బన్: నివాళులు అర్పిస్తున్న నిర్మల్ ఎస్పీ

బాసర: ఆర్జీయూకేటీలో..

భైంసాటౌన్: చీపురుతో విధులను శుభ్రం చేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, నాయకులు

ఇంద్రవెల్లి: మర్కాగూడలో..

ఉట్నూర్ రూరల్: ఘన్‌పూర్‌లో ...

ఇచ్చోడ: సిరికొండ గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తలమడుగు: నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజమోహన్

నార్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఖానాపూర్: నివాళులర్పిస్తున్న రాజురా సత్యం, లయన్స్ క్లబ్ సభ్యులు

పెంబిలో..

దస్తురాబాద్‌లో...

సారంగాపూర్: ఆలూర్‌లో...

దిలావర్‌పూర్‌లో..

డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

ఎదులాపురం, అక్టోబర్ 2 : నేటి నుంచి డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండు అర్బన్ వార్డులు, గ్రామ పంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా సర్వే బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 8వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలని, 9న స్క్రూటినీ జరిపి, 10న సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా ఆర్డీవో, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

13 మంబిపై కేసు

ఎదులాపురం, అక్టోబర్ 2 : డీజే డబ్బుల విషయంలో మాటమాట పెరిగిన గొడవకు దారి తీసిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన పరస్పరదాడుల్లో యోగేశ్ గ్రూపునకు చెందిన ఆరుగురిపై వికాస్ గ్రూపుకు చెందిన ఏడుగురిపై బుధవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

తల్లిదండ్రుల ఆశయలను నేరవేర్చాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్ 2: సమాజంలో తల్లిదండ్రులు బతికి ఉన్నప్పటి వరకు వారి ఆశయాలను నేరవేర్చాలని నారాయణ మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్మశాన వాటికిలో సర్వపిత్రి అమావాస్యను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆధ్మాత్మిక కార్యక్రమంలో నారాయణ మహారాజ్ పాల్గొని భక్తులకు వివిధ అంశాలపై ప్రవచనాలు బోధించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి.. రిమ్స్‌కు తరలింపు

ఎదులాపురం, అక్టోబర్ 2 : ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ బ్రిడ్జి సమీపంలో బైపాస్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు పక్కనే ఒక వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన అసద్‌తో ఇజ్రాయిల్ మేనత్త కూతురుతో వివాహం జరిగి అక్కడే ఉంటున్నారు. అయితే యవత్మాల్ జిల్లా అర్ని తాలూకా సదాబ సవులికి చెందిన ఇజ్రాయిల్ (30) మేనత్త కూతురుతో అసద్ భార్యకు ఇజ్రాయిల్ మధ్య అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఇజ్రాయిల్‌తోపాటు బంధువైన రఫిక్‌ను రాంపూర్ బైపాస్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు దగ్గర రమ్మని మాట్లాడుకుందామని అసద్ ఫోన్ ద్వారా ఇజ్రాయిల్‌కు చెప్పాడు. దీంతో అక్కడ చేరుకున్న తర్వాత ఇద్దరి మధ్య మాటకు మాట పెరిగి గొడవకు దారి తీస్తుంది. ఈ క్రమంలో అసద్ తన వెంట తీసుకొచ్చిన కత్తితో ఇజ్రాయిల్ వీపైపు దాడి చేశాడు. గాయాలు కావడంతో అసద్ అక్కడ నుంచి పారిపోయాడు. కత్తి దాడిలో గాయపడ్డ వ్యక్తిని రిమ్స్‌కు తీసుకెళ్లారు. కత్తిపోటుతో గాయపడిన ఇజ్రాయిల్ వీపుపై 25 కుట్లు వరకు పడ్డాయని వైద్యులు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అసద్‌తోపాటు మరికొందరిపై హత్యాయ్నతం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముజాహిద్ తెలిపారు.

ఆధ్యాత్మిక మార్గంలోనే మానసిక ప్రశాంతత

తలమడుగు, అక్టోబర్ 2: ఆధ్యాత్మిక మార్గంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అడిషనల్ ఎస్పీ సురేందర్ రావ్ అన్నారు. బుధవారం భరంపూర్ కొండాపై వెలిసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఆలయ కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ ప్రకాశ్, ఎస్ఐ అంజమ్మ, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు రాజు, మల్లేశ్, ప్రతాప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

PANCH SHEEL COLLEGE OF EDUCATION
Gajulpet Street, PO:Nirmal, Dist. Nirmal. T.S.
B.Ed MANAGEMENT SEATS (25%)
Applications are invited for the 25% B-Category B.Ed Management Seats from the eligible Candidate 2024-2025
Seats Available ❖ Mathematics -02,❖ Bio Science -02, ❖ Social Studies -05, ❖ Physical Science -02, ❖ English -01.
Eligibility TS-Edcet, 50% Marks in Concerned Degree for "OC" and 40% for SC, ST, BC.
The last date for Admission and applications should reach to the office on or before 05-10-2024.
Principal
Cell: 9948808786 Email:panchsheel.net@gmail.com

ప్లాస్టిక్‌ను మానేసి పర్యావరణాన్ని కాపాడుదాం

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 2: మండలంలోని కుస్లి, గొల్లమాడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌ను తగ్గించడానికి స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. ఇందులో స్టీల్ ప్లేట్లు , స్టీల్ గ్లాసులు కొనుగోలు చేసి ఫంక్షన్‌లలో ప్లాస్టిక్‌కు బదులుగా వీటిని ఉపయోగిస్తే కొంత మేరకు తగ్గించే అవకాశం ఉందని ఎంపీడీవో పుష్పలత తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, సంధ్యారాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవ చేయలన్న తపన ప్రతి ఒక్కరిలో కలగాలి

ఎదులాపురం, అక్టోబర్ 2 : సేవ చేయలన్న తపన ప్రతి ఒక్కరిలో కలిగించేల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సేవ పక్వాడకు పిలుపునిచ్చారని ఎంపీ నగేశ్ అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభమైన సేవా పక్వాడ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా కొలిపుర ఖానాపూర్ చెరువు వద్ద గల బతుకమ్మ ఘాట్ వద్ద గుర్రపు డెక్కను ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి తొలగించారు. అనంతరం అక్కడి ఉమామహేశ్వర ఆలయంలో పూజలు చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీకి వచ్చిన ఎంపీ, ఎమెల్యేలను సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, కౌన్సిలర్ , ఆదినాథ్, లాలామున్న, విజయ్ బోయర్, భీంసేన్ రెడ్డి, వేదావ్యాస్ పాల్గొన్నారు.

నేషనల్ క్రైమ్ కంట్రోల్ కార్యవర్గంలో నియామకం

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 2 : నిర్మల్ జిల్లా నేషనల్ క్రైమ్ కంట్రోల్ కార్యవర్గంలో పలువురి నియామకం జరిగింది. పట్టణంలో బుధవారం నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలాధ్యక్షుడిగా షేక్ అఖిల్, జిల్లా సభ్యులుగా జాప ప్రదీప్, హాజి మస్తాన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్, జిల్లా అధ్యక్షుడు ఎండీ జుబేర్, ఉపాధ్యక్షుడు మోహిస్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సాజిత్, తదితరులు పాల్గొన్నారు.

మండలవాసికి డాక్టరేట్

బోథ్, అక్టోబర్ 2 : బోథ్‌కు చెందిన అనసూయ-రాజన్న రెండో కూతురు గంగామణి డాక్టరేట్ పట్టా సాధించింది. తమిళనాడు రాష్ట్ర టీచర్స్ ఎడ్యుకేషన్ విశ్వ విద్యాలయం నుంచి డాక్టర్ పట్టాను అందుకుంది. తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) చైర్మన్, ప్రొఫెసర్ పంకజ్ అరోరా చేతుల మీదు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. దీంతో కుటుంబీకులు, గ్రామస్తులు గంగామణిని అభినందించారు.

రక్తదానం చేసిన మనోజ్‌యాదవ్

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 2 : నిర్మల్‌కు చెందిన సాయి ఈశ్వర్ అనే నిరుపేద బాలుడు రక్తహీనతతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న భారతి ఫౌండేషన్ చైర్మన్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. ఈసవేని మనోజ్‌యాదవ్ బుధవారం హుటాహుటిన వెళ్లి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాడు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

బాసర, అక్టోబర్ 2 : బాసర సరస్వతీ అమ్మవారిని బుధవారం హైకోర్టు జాయింట్ రిజిస్ట్రార్ కే శ్రీనివాసరావు, సిద్ధిపేట్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి కే సాయిరమాదేవి, భైంసా జడ్జి దేవేంద్రబాబు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట ఆలయ అర్చకులు, అధికారులు ఉన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, అక్టోబర్ 2 : గిరిజన సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సుందరయ్య భవనంలో నిర్వహించిన టీఏజీఎస్ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 17న కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా గ్రామగ్రామాన వర్ధంతి కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏజెన్సీ డీఏసీ వేయాలని గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సంరక్షణకై గ్రామాల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు, ఉపాధ్యక్షులు మడావి నాగోరావ్, భీంరావ్, నాయకులు ఆత్రం కిష్టన్న, మహేశ్, కనకమలుకు పాల్గొన్నారు.

దుండగుడిని ఉరి తీయాలి

ఎదులాపురం, అక్టోబర్ 2: లైంగిక దాడి చేసిన దుండగుడిని ఉరి తీయాలని టైగర్ గ్రూప్ ఉపాధ్యక్షుడు బట్టు మహేశ్ డిమాండ్ చేశారు. ఇటీవల ఆదిలాబాద్‌లో మూడేళ్ల పాపపై జరిగిన లైంగికదాడిని ఖండిస్తూ విద్యానగర్ కాలనీలో నిరసన తెలిపారు. మహిళలపై జరుగుతున్న లైంగికదాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో జరిగిన ఘటనలో బాధితురాలికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జాదవ్ గోపాల్, శశికాంత్, టాఫిక్, దినేశ్, సాయికుమార్, స్వప్న పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టాలి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 2 : రాష్ట్ర స్థాయిలో నిర్మల్ జిల్లా పేరును నిలబెట్టాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. బుధవారం నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, పీడీ భూమన్న పాల్గొన్నారు.

కిశోర గాంధీయం పుస్తకావిష్కరణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని నిర్మల్‌కు చెందిన చట్ల గజ్జారాం విశ్రాంత ఎంపీడీవో రచించిన కిశోరగాంధీయం అనే ఖండకావ్యాన్ని బుధవారం నిర్మల్ లయన్స్‌లో ఆవిష్కరించారు. డాక్టర్ అప్పాల చక్రదారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తిరునగరి సురశేఖర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డా. దామెర రాములు, డా. ఉప్పు కృష్ణంరాజు, తొడిశెట్టి పరమేశ్వర్, మునిమడుగుల రాజారావు, నేరెళ్ల హనుమంతు, డా. మురళీధర్, పత్తి శివప్రసాద్, కామారపు జగదీశ్వర్, నారాయణ, పోలీస్ భీమేశ్, బొండిడి పురుషోత్తంరావ్, శైలజ కవులు, కళాకారులు పాల్గొన్నారు.

అన్ని కేటగిరీల అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు రావాలి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 2 : నిర్మల్ జిల్లాలో జరుగుతున్న డీఎస్సీ 2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనలో భాగంగా అన్ని కేటగిరీల అభ్యర్థులు పరిశీలనకు హాజరు కావాలని జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనలో భాగంగా పండితులు, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలోని అన్ని సబ్జెక్టుల ఖాళీలకు 1:3 అభ్యర్థుల జాబితా విడుదలైందని ఆ విషయం అభ్యర్థుల సెల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో సమాచారం పంపబడిందని పేర్కొన్నారు. మెసేజ్ వచ్చిన వారందరు ధ్రువపత్రాల పరిశీలనకు నిర్మల్‌లోని కొండాపూర్ నందుగల సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఎదులాపురం, అక్టోబర్ 2 : ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఠాకూర్ హోటల్ వద్ద 4 ఆటోలు, గాంధీ చౌక్ మాక్స్ వాహనంలో 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. మ్యాక్స్ వాహనంలో గుండవర్ రాజు ప్రకాశ్, చింతావర్ సంతోష్, ముందే అంకుశ్, అలాగే ఆటో డ్రైవర్ ఇమ్రాన్ అహ్మద్‌ను అరెస్ట్ చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారుగా రూ.40 వేలు ఉంటుందని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నేరడిగొండ, అక్టోబర్ 2 : నేరడిగొండ మండలం కుమారి గ్రామంలో పేకాట స్థావరంపై బుధవారం పోలీసులతో కలిసి ఎస్ఐ దాడి చేశారు. పేకాటాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.5850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి ఒకరి మృతి

బాసర, అక్టోబర్ 2 : బాసర గోదావరిలో ప్రమాదవశాత్తు కాలు జార